నవభూమి హైదరాబాద్
29 సెప్టెంబర్,2024 ఆదివారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in

# శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం దౌర్జన్యం

- జర్నలిస్టులు, విద్యార్థి సంఘాల నాయకులపై దాడి
- పోలీసుల సమక్షంలోనే కెమెరాలను లాక్కున్న గూండాలు
- విద్యార్థినుల తల్లిదండ్రులను సైతం అనుమతించని వైనం
- శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలకు డిమాండ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 28:** శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం దాడుల కు పాల్పడుతోంది. అక్రమాలను ప్రశ్నించడానికి వచ్చిన విద్యార్థి సంఘాల నాయకులపై బెదిరింపుల కు దిగుతున్నారు. కవరేజీ చేస్తున్న మీడియాను సైతం బూతులు తిడుతూ బెదిరిస్తున్నారు. కొంతమంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ కాగా వందలాది మంది విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులను సైతం అనుమతించకుండా వేధిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టులపై పోలీసుల ముందే దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టారు. మాదాపూర్ పోలీస్ స్టేషనులో పోలీసుల ముందే శ్రీ చైతన్య కళాశాల సిబ్బంది విద్యార్థి సంఘాల నాయకులను కాలుతో తన్నడం చూస్తే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పోలీస్ సిబ్బందిని సైతం ప్రిన్సిపల్ అనుమతించకపోవడం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు మాత్రం శ్రీ చైతన్య యాజమాన్యానికి కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి వివరాలిలా ఉన్నాయి.

మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల శ్రీ చైతన్య అక్షర సీఓ క్యాంపస్ హాస్టళ్లలో వేలాది మంది విద్యార్థినులు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. పలువురు విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ కావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వందలాది మంది అమ్మాయిలు విష జ్వరాలు, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏబీవీపీ, ఎన్టీవీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం కాలేజీ హాస్టల్ వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన పలువురు గుండాల్లాగా వ్యవహరిస్తూ విద్యార్థి సంఘాల నాయకులపై దాడికి దిగగా తల్లిదండ్రులను సైతం అనుమతించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

**జర్నలిస్టులను బెదిరించిన శ్రీ చైతన్య సిబ్బంది:**
**- వైజెపి నాయకులను చితకబాదిన గూండాలు**

శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన అయ్యప్ప సొసైటీలోని అక్షర సీఓ క్యాంపస్ హాస్టల్ వద్దకు ఇండియన్ నేషనల్ యువజన పార్టీ అధ్యక్షుడు బందెల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు శనివారం ఇక్కడికి చేరుకున్నారు. కాలేజీకి చెందిన కొంతమంది సిబ్బంది గూండాల్లాగా వ్యవహరిస్తూ బూతులు తిడుతూ వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. వైజేపీ నాయకులను బూతులు తిట్టి చేతులతో కొట్టి కాళ్లతో తన్ని బట్టలు చింపారు. కవరేజ్ చేస్తున్న రాజ్ న్యూస్, కాళోజీ టీవీ రిపోర్టర్లను బెదిరించి తోసివేశారు. కొంతమంది కెమెరాలను కూడా లాక్కుని వెళ్ళగొట్టారు. దాడికి పాల్పడ్డ శ్రీ చైతన్య సిబ్బందిపై రిపోర్టర్లు, వైజెపి నాయకులు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషనులోనే పోలీసుల సమక్షంలోనే విద్యార్థి సంఘం నాయకుడిని శ్రీ చైతన్య కళాశాల సిబ్బంది కాళ్లతో తన్నడం గమనార్హం. ఈ కళాశాలకు ఎలాంటి అనుమతి లేదని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు నిర్ధారించారని, అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఇండియన్ నేషనల్ యువజన పార్టీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ప్రశ్నించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకునేంతవరకు పోరాటం చేస్తామని వైజేపీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ పేర్కొన్నారు.





# అజీద్‌కు అక్కినేని ఎక్సలెన్స్ మీడియా అవార్డ్ అందజేత

- త్యాగరాయగానసభలో ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చేతుల మీదుగా పురస్కారం
- అనంతరం అజీద్‌కు ఘనంగా సన్మానం..మెమెంటోల అందజేత
- అక్కినేనితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న అజీద్
- తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుకున్న అజీద్

**చిక్కడపల్లి 28 సెప్టెంబర్ (నవభూమి ప్రతినిధి):** తెలంగాణా భాషా సంస్కృతిక శాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయ గానసభలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, వివిధ పత్రికల్లో ఎడిటర్‌గా సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ అజీద్ కు సీల్ వెల్ శృతిలయ అక్కినేని మీడియా ఎక్సలెన్సి అవార్డ్ 2024, అందుకున్నారు. ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొని అవార్డ్ గ్రహీతలకు పుష్ప గుచ్చాలు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అబ్దుల్ అజీద్ మాట్లాడుతూ జర్నలిస్టుగా తన తొలి ఇంటర్వ్యూ అక్కినేని నాగేశ్వరావు తోనే మొదలైందని, అటువంటి మహానటుడు ఆత్మ భూషణ్ అక్కినేని పేరుతో మీడియా ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం జన్మ ధన్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా నికార్సైన నిజాలు వెలుగులోకి తెచ్చి ప్రజల తరపున ప్రజల కోసం తాను పనిచేయడానికే జర్నలిజం ఎంచుకున్నానని జర్నలిస్టుగా ఎడిటర్ గా చేసిన సేవలకు లభించిన గుర్తింపును సంతోషంగా స్వీకరిస్తున్నానని తెలియజేశారు.నవభూమి విలేకరులు అజీద్‌ను సన్మానించారు.






## బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి యాదవ బస్తీలోని గుర్రాంపల్లి బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా కూల్చివేతల భయంతో ఆత్మహత్య చేసుకుందన్న సమాచారం తెలియడంతో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బుచ్చమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడ అనవసరమైన వదంతులు, పుకార్లు విని ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని సూచించారు. హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలో ప్రజలకు పూర్తి అవగాహన కలగజేయాలన్నారు. హైడ్రా పేరు వింటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, తమ జీవితకాలం అంత కష్టపడి సొంత ఇల్లు కట్టుకుంటే ఎ క్షణాన ఏమవుతుందో అని బిక్కు బిక్కుమని జీవిస్తున్నారన్నారు. వారిని కాపాడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

## మహిళా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి: వినయ్‌కుమార్



**కూకట్‌పల్లి , సెప్టెంబర్ 28 , (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహిళలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ కోరారు. మూసాపేట్ డివిజన్ లోని తూము వినయ్ కుమార్ కార్యాలయంలో శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమాదేవి, జిల్లా మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోనూ, నియోజకవర్గంలో మహిళలు ఎన్నో సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ, పార్టీని అధికారంలోకి తీసుకురావటంలో ఎంతో కృషి చేశారని, వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని అన్నారు. మహిళలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మహిళలకు అందేలా, అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, మణెమ్మ, లక్ష్మి, జగదాంబ, లీలా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి టెంపుల్ బస్‌స్టాప్‌లో అమ్మవారి మండప పూజ



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్ లో అమ్మవారి నవ రాత్రులకు పూజా కార్యక్రమం చేసే మండప కార్యక్రమాన్ని కేపీహెచ్ బి కల్చరల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరుణాకర్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, శ్రీకాంత్ గుప్తా, కొమ్ము బాబురావు, శేషగిరి నాయుడు, రాజు ముదిరాజ్ , లుంగీ రాజు, శివ నాయుడు, స్వామి, మోయిస్, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ భవిష్యత్తు అవసరాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- హైడ్రా మీద స్థానిక టిఆర్ఎస్, బిజెపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారు
- బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడంపై అనుమానాలు ఉన్నాయి
- బుచ్చమ్మ నివాసాలకు హైడ్రా నోటీసులు ఇవ్వలేదు
- చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాల కబ్జాలో ప్రజాప్రతినిధి ప్రమేయం ఉంది
- తమ తప్పులు బయటపడతాయని పేదల మరణాన్ని అడ్డు పెట్టుకుంటున్నారు
- బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు
- నిర్వాసితులకు మాప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తుంది

ఫోటోరైటప్: 28 కేపీ 06లో.... సమావేశంలో మాట్లాడుతున్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** తన రాజకీయ భవిష్యత్తు అవసరాల కోసమే కొందరు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కొందరు నాయకులు చేస్తున్న విమర్శల పై ఆయన బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లిలో శుక్రవారం మృతి చెందిన బుచ్చమ్మ మరణాన్ని అడ్డు పెట్టుకొని హైడ్రా మీద స్థానిక టిఆర్ఎస్, బిజెపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ స్థలాల్లో చెరువుల్లో ఇళ్ళు నిర్మిస్తే తప్పకుండా కూల్చివేతలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. బుచ్చమ్మ లాంటి పేద ప్రజలను అడ్డంపెట్టుకుని కొందరు నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. గత పది ఏళ్లలో నియోజకవర్గంలో చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు కబ్జా కావడంలో స్థానిక ప్రజాప్రతినిధి ప్రమేయం ఉందని ఆరోపించారు. తన తప్పులు ఎక్కడ బయటపడతాయో అన్న భయంతో పేద ప్రజల మరణాన్ని కూడా అడ్డుపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. అసలు నోటీస్ ఇవ్వకుండానే బుచ్చమ్మ ఇల్లును ఎలా కొలుస్తారు అన ప్రశ్నించారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడంపై అనేక ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. దీని వెనక మరేదైనా కారణాలు ఉన్నాయేమో తెలుసుకోవాల్సి ఉందన్నారు. బుచ్చమ్మకు తన ఇల్లు కూలుస్తామని ఎలాంటి నోటీస్ ఇవ్వలేదని స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారన్నారు ఆమె మరణం పై బండి రమేష్ విచారం వ్యక్తం చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటే ఓర్వలేకనే కొందరు హైడ్రా పై విషం చిమ్ముతున్నారన్నారు. చెరువుల ఆక్రమించి షెడ్లు నిర్మించి అద్దెల రూపంలో కొందరు ధనవంతులు లబ్ధిపొందుతున్నారన్నారు. నగర ప్రజలకు భవిష్యత్తులో నీటి అవసరాలు తీరాలంటే కచ్చితంగా సహజ వనరులను రక్షించుకోవాల్సి ఉందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్య తోనే టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు పేదోళ్లకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు.

నివాసం కోల్పోయిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయిస్తుందన్నారు. సీఎం చేపట్టబోయే పథకాలన్నీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జ్యోతి, లక్ష్మయ్య, నరసింహ యాదవ్, సుధాకర్, టైగర్ యాదగిరి, జమీర్, ఆయాజ్, అస్లాం, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు



## షాహిద్ భగత్ సింగ్ చూపిన బాటను యువత అనుసరించాలి

### కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** షాహిద్ భగత్ సింగ్ చూపిన బాటను యువత అనుసరించాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని శనివారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలను తృణప్రాయంగా ఉంచి ఉరికంబం ఎక్కిన గొప్ప ధీరోదాత్తుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జ్యోతి, లక్ష్మయ్య, నరసింహ యాదవ్, సుధాకర్, అరుణ్ ,కృష్ణారావు, అనిల్, అస్లాం, భరత్, రమణ, నరేందర్, క్రిస్టోఫర్, టైగర్ యాదగిరి, అరుణ్, జమీర్ ,ఆయాజ్ ,తదితరులు పాల్గొన్నారు



## సీఎం సహాయ నిధి నిరు పేదలకు వరం

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** సీఎం సహయ నిధి నిరు పేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి డివిజన్, సంగీత్ నగర్ కు చెందిన షేక్ వలి మహమ్మద్ ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. వారి తండ్రి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని సంప్రదించగా వారిచే ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయించారు. ఈ సందర్భంగా ఎల్‌ఓసి ద్వారా రూ.70000 లు మంజూరు ఐన లెటర్ ను..శనివారం ఆయనతో పాటు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లు షేక్ గులాం మహమ్మద్ కు చెక్కును అందజేశారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్, గొట్టి ముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, మేకల రమేష్, నయీమ్ పాల్గొన్నారు.



# మతమేదైనా దైవం ఒక్కటే : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28(నవభూమి ప్రతినిధి):** దుందిగల్ మున్సిపాలిటీ పరిధి దుందిగల్ లో నూతనంగా నిర్మించిన మస్జిద్ -ఈ - అరాఫత్ ప్రార్థన మందిరాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరం గంగా జమున తహజీబ్ అని, అల్లా దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని అన్నారు. ఆచరణలు వేరైనా దేవుడు ఒక్కడేనన్నారు. అనంతరం నిర్వహించిన మిలాద్ - ఉల్ - నబీ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు అక్రమ్, హాజీ, ఆయూబ్, మోసిన్, కౌన్సిలర్లు శంబీపూర్ క్రిష్ణ, జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి, నాయకులు జక్కుల శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, భీమ్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు బండారి మహేశ్, ప్రవీణ్ నాయక్, పిట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కిడ్స్ స్కూల్‌లో విజయ దశమి, బతుకమ్మ వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి,



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 28(నవభూమి ప్రతినిధి)**గాజులరామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం కైలాస్ హిల్స్ హాలో కిడ్స్ స్కూల్లో ఎండి వారలు లక్ష్మి. అరుణ్ ఆధ్వర్యంలో విజయదశమి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి .ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాగారంలోని ది మాస్టర్ మైండ్ స్కూల్‌కు అరుదైన గౌరవం

### రాష్ట్ర ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ విద్యా రంగానికి గౌరవ సన్మానం

**నాగారం, సెప్టెంబర్ 28,(నవభూమి న్యూస్):** నాగారం ద మాస్టర్ మైండ్ స్కూల్ ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం దక్కించుకున్న వైనం గౌరపదం. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈసీఐఎల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ విద్యా రంగానికి అరుదైన గౌరవ సన్మానాన్ని ద మాస్టర్ మైండ్ స్కూల్ నాగారం అరుదైన గౌరవనీ దక్కించుకుంది.

ఈ గౌరవ సన్మానంలో భాగంగా మాస్టర్ మైండ్ స్కూల్ నాగారం ప్రిన్సిపల్ కృష్ణవేణి,ఉపాధ్యాయురాలు అలివేలు మంగ, రజిని, స్వప్న ఉపాధ్యాయురాళ్ల కృషి అమోఘమని వారి నిరంతర కృషి అందరికీ ఆదర్శ దాయకమని కొనియాడుతూ.. వీరికి గౌరవ సత్కారాన్ని ఈ సభలో అందించడం జరిగింది. ఈ సభలో గౌరవ జస్టిస్ చంద్రకుమార్, కీసర మండల విద్యాధికారి శశిధర్, ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.




ఓఎన్ కాంపిటిషన్ ద్వారా జరిపే

# నియామకాలలో రోస్టర్ పాటించాలి

- జేయన్టీయు హెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి
- కొత్త వీసీ నియామకం తర్వాతనే ఖాళీలను భర్తీ చేయాలి
- నిబంధనలకు విరుద్ధంగా ఔట్సోర్సింగ్ నియామకాలు
- ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా నియామకాలు
- రోస్టర్ పాయింట్స్‌పై 2008 నుండి ఇతర ఏజెన్సీల చేత సమగ్ర విచారణ జరిపించాలి
- అసిస్టెంట్ రిజిస్టర్ డిప్యూటీ రిజిస్టర్ పోస్టులను ఓపెన్ కాంపిటీషన్ పద్ధతి ద్వారానే భర్తీ చేయాలి



**కూకట్‌పల్లి నవభూమి ప్రతినిధి:** జేఎన్టీయూ హెచ్ లో నాన్ టీచింగ్, గజిటెడ్ ఉద్యోగాలలో ఒపెన్ కాంపిటిషన్ ద్వారా జరిపే నియామకాలలో రోస్టార్ పాటించాలని జేఎన్టీయూ హెచ్ జేఏసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జేయన్టీయు హెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో 2008 లోజేఎన్టీయూ హెచ్ ను ప్రాంతాల వారిగా జేఎన్టీయూ అనంతపుర్, జేఎన్టీయూ కాకినాడ, జేఎన్టీయూ హైదరాబాద్ గా పరిపాలన సౌలభ్యం కోసం విభజించారన్నారు. 2008 నుండి రోస్టర్ పాయింట్స్ మెయింటెనెన్స్ చేయకుండా అడ్డగోలుగా నాన్ టీచింగ్ స్టాఫ్ గా ప్రమోట్ చేస్తున్నారన్నారు. కొందరు ఆంధ్ర అధికారులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పేర్లతో వారి వద్ద పని చేసిన వారికి అదేవిధంగా గతంలో తొలగించబడ్డ ఉద్యోగుల తో పాటు వివిధ ప్రవేశ పరీక్షల కొరకు అదనపు సిబ్బందిని తీసుకొని పూర్తైన వెంటనే తొలగించకుండా ఆయా డిపార్ట్మెంటులలో గుట్టు చప్పుడు కాకుండా నియమిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ కు విరుద్ధంగా యూనివర్సిటీలో ఉన్న ఒక ముఖ్య అధికారి కొన్ని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సీనియారిటీ పక్కన పెట్టి, తమ మనుషులకు ప్రమోషన్ల పేర్లతో ఉత్తర్వులు ఇవ్వడంతో ఉద్యోగులు మనోవేదనకు గురౌతున్నారన్నారు. కనీసం ఉద్యోగుల సీనియరిటీ లిస్టు కూడా బహిర్గతం చేయకుండా కొందరు ఆంధ్ర ప్రాంత ఉద్యోగుల కనుసన్నలలో యూనివర్సిటీ అధికారులు తెలంగాణ ఉద్యోగులకు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆరోపించారు. రోస్టర్ పాయింట్స్ పాటించాలని అనేక సార్లు తెలంగాణ ఉద్యోగులు యూనివర్సిటీ విసి, రోస్టర్ అండ్ రిజిస్టర్ లకు వినతి పత్రం అందజేసినట్టు గుర్తు చేశారు. కాని నేటి వరకు రోస్టర్ పాయింట్స్ నియామకాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. కొందరు యూనివర్సిటీ అధికారులు రోస్టర్ పాయింట్స్ పై విచారణ జరిపినప్పటికీ, ఇంతవరకు అధికారుల కమిటీ రిపోర్ట్ పక్కన పెట్టి తమకనుకూలంగా ఉన్న వారికి మినిస్టేరియల్ ప్రమోషన్లో ప్రాధాన్యత ఇవ్వడంతో సదరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాలపై యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకుపోయిన వారిని ఏదోరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. యూనివర్సిటీ లో ఉద్యోగ సంఘాలను నిర్వీర్యం చేసి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్స్ పై 2008 నుండి సంబంధిత అధికారుల చేతగానీ, ఇతర ఏజెన్సీల చేత సమగ్ర విచారణ జరిపిన తరువాతనే ప్రస్తుతం ఉన్న ఖాళీలను పూరించాలని కోరారు. అదేవిధంగా కొత్త వీసి నియామకం తర్వాతనే ఈసీ ఏర్పాటు చేసి జేఎన్టీయూ యూనివర్సిటీ చట్టం ప్రకారం ఓపెన్ కాంపిటీషన్ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అసిస్టెంట్ రిజిస్టర్ డిప్యూటీ రిజిస్టర్ పోస్టులను ఓపెన్ కాంపిటీషన్ పద్ధతి ద్వారానే భర్తీ చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత తరపున యూనివర్సిటీ అధికారులకు జేఎన్టీ హెచ్ యు జేఏసీ విద్యార్థి సంఘాల తరపున డిమాండ్ చేస్తున్నమన్నారు. రెగ్యులర్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలలో రోస్టర్ పద్ధతిని పాటించి తెలంగాణ వారికి కూడా అవకాశం కల్పించాలన్నారు. నియామకాల విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం, రిజిస్టర్, ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు లకు జేఏసీ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు బిక్షపతి తెలిపారు

తెలంగాణ పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా

# బొమ్మ ప్రవల్లిక నియామకం

**ఖైరతాబాద్‌, సెప్టెంబర్ 28 (నవభూమి ప్రతినిధి),** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం(టిపిపిఎస్) రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా బొమ్మ ప్రవల్లిక నియామకంరాజకీయంగా మహిళలను చైతన్య పరుస్తా.ప్రవల్లిక నేత అన్నారు.తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ విభాగ ప్రధాన కార్యదర్శిగా బొమ్మ ప్రవల్లిక నేత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమర్తపు మురళి, మాచర్ల రామచంద్రం, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం, రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మ ప్రవల్లిక నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి మహిళలను చైతన్యవంతం చేసి వారిని రాజకీయంగా తమ సత్తా చాటే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు, పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని విద్యాపరంగా ఉద్యోగ పరంగా మొదటి స్థానంలో ఉన్నారని, రాజకీయపరంగా కూడా మొదటి స్థానం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా ప్రతి ఒక్క





రంగంలో తమ ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థానంలో గౌరవింపబడుతున్నారని ఆమె పేర్కొన్నారు రాజకీయపరంగా కూడా మహిళలను చైతన్యవంతులను చేసి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటనలు చేపట్టి రాజకీయంగా మహిళలను అసెంబ్లీలలో పార్లమెంటులో ఎంపీ ఎమ్మెల్యేలుగా పోటీ చేయించే స్థితికి తీసుకొచ్చి పద్మశాలీ మహిళల విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చేందుకు అనునిత్యం కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లలో బీసీ పద్మశాలి మహిళలు పోటీచేసి గెలిపించేందుకు పద్మశాలి కుటుంబ సభ్యులంతా నిరంతరం కృషిచేసి పద్మశాలీల సత్తా నిరూపిద్దాం అని పద్మశాలి సమాజానికి పిలుపునిచ్చారు. తనను నమ్మి పదవి అప్పగించిన పద్మశాలి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పద్మశాలీ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెడతానని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా నరేందర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ నాయకురాలు బిళ్ళ దీపిక, మహిళా నేతలు చింతకింది అనురాధ, రోజా, శ్రీకాంత్, మాదాసు ప్రశాంత్, బొమ్మ అమరేందర్ పాల్గొన్నారు

## గాజులరామరం సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు బదిలీ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:(నవభూమి ప్రతిని ధి)** కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ విభాగం లోఎన్నో సంవత్సరాలుగా తీష్ట వేసిన అధికారులను బదిలీ చేశారు.గాజులరామ రం సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఎసిపి సంతోష్ తో పాటు, సేక్షన్ ఆఫీసర్స్ నరేష్, సంగీత,, కుత్బుల్లాపూర్ సర్కిల్ లోని టౌన్ ప్లానింగ్ లో సేక్షన్ ఆఫీసర్ ప్రభావతి బదీలీ అయ్యారు. ఎసిపి ఖైరతాబాద్ బధిలికాగా, సంగీ.త మల్కాజిగిరి కి బదిలీ అయ్యా రు.నరేష్ ఘోష్ మహల్ బదిలీ కాగా, కుత్బుల్లా పూర్ టౌన్ ప్లానింగ్ లో సేక్షన్ అధికారి ప్రభావతి ని మూసపేట్ జోనల్‌కు బదిలీ అయ్యారు.

# 23 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28: (నవభూమి ప్రతినిధి)** సూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జోన్ పరిధిలో జరిగిన క్రీడల్లో కబడ్డీ వాలీబాల్ కోకో ఆటల్లో.దుండిగల్ విద్యార్థులు అండర్ 17 బాలురు, బాలికలు ప్రథమ స్థానం. అండర్ 14 బాలురు ద్వితీయ స్థానం పొందారు. స్థానిక కౌన్సిలర్ జే కే యాదవ్ విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ము త్యం గౌడ్, పిటి రాధిక , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు







**మల్కాజిగిరి -నవభూమిప్రతినిధి:** శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు జిల్లా క్రీడా యోజన శాఖ అధికారి గోపాల్ రావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు వైభవంగా జరిగాయి ఈ ఉత్సవాలలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి ఉత్సవాల కోసం యువ కళాకారులను ఎంపిక చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ కళా సాంస్కృతిక ఉత్సవాలలో జానపద నృత్యాలు జానపద గేయాలు పెయింటింగ్ వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది ప్రపంచంలో అత్యంత నియోజకవర్గమైన మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా లో అత్యధికంగా ఈ నాటి కార్యక్రమంలో 700 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం విశేషం అయితే వీరంతా కూడా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కావడం అభినందనలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని పెంచుతాయని పోటీతత్వం ఉంటేనే ఇంకా ఎక్కువగా పట్టుదలతో ఈ విషయాన్ని సాధించడానికి ఉపయోగపడుతుందని కాబట్టి అందరూ ఉత్సాహంతో ఈపోటీల్లోపాల్గొనితమతమప్రతిభలో నిరూపించుకోవాలని ఇక్కడ వరకు వచ్చాము అంటే సగం గెలిచినట్టే అని కాబట్టి గెలుపు ఓటమి మన ప్రయత్నం పై ఫలితం ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా కళాకారులను ఉద్దేశించి ప్రసంగించారు తర్వాత మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్రీడా యోజన అభివృద్ధి శాఖ అధికారి గోపాల్ రావు మాట్లాడుతూ ఈ పోటీలలో జిల్లా స్థాయి నుంచి ఫస్ట్ సెకండ్ వారిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని అందరికీ కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని కాబట్టి క్రమశిక్షణతో సూచించిన నియమాల ప్రకారం గా అందరూ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఉదయం 10 గంటల నుంచి వివిధ అంశాలలో జరిగిన ఈ సాంస్కృతిక నైపుణ్య కళ రూపాల పోటీలు సాయంత్రం 6 గంటలకు ముగిసాయి తర్వాత ముగింపు సమావేశంలో వివిధ రంగాలలోని వారికి ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు పాటిస్ పై అయినవారికి సర్టిఫికెట్స్ నేతలు మరియు జిల్లా యువజన క్రీడ అభివృద్ధి అధికారి జాతీయ యోజన అవార్డు సుధారాణి చేతులమీదుగా అందజేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాంబశివరావు గారు ఇతర అధికారులు ప్రభుత్వ స్కూల్స్ ఫిజికల్ డైరెక్టర్స్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు కనీవినీ అనుగని చేతిలో యువ కళాకారుల పాల్గొన్న మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా స్థాయి భజన ఉత్సవాలు ఎంతో ఘనంగా ముగిసాయి ఈ సందర్భంలోనే స్వచ్ఛభారత్ అనే అంశం మీద కూడా అందరితో ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది ఈ కార్యక్రమం తో మరింత ప్రత్యేకత సంతరించుకుంది ఎందుకు సహకరించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు స్కూల్ ఇన్చార్జి ఇంకా తదితరులకు జిల్లా క్రీడా యువజన అభివృద్ధి శాఖ అధికారి గోపాల్ రావు గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# యూజీడీ పనులు ప్రారంభించిన చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** నూతనంగా యూజీడీ నిధులతో నిర్మిస్తున్న పనులను బొల్లారం చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ప్రారంభించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోలో 13, 14వ వార్డులో మున్సిపల్ నిధులు 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న యూజీడీ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి,కమిషనర్ మంగతాయారు,
స్థానిక వార్డు కౌన్సిలర్ వి.వేణుగోపాల్ రెడ్డి , ఏఈ కిష్టయ్య, కాంట్రాక్టర్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## .రైతుల తలరాత మార్చే కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు

# రూ. 80 వేల కోట్లంటే గగ్గోలా?-కేటీఆర్

- రూ. లక్షా 50 వేల కోట్ల మూసీ ప్రాజెక్ట్ తో మురిసే రైతులెంతమందీ?
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా...మూసీ ప్రాజెక్టంటేనే ముఖ్యమంత్రికి మక్కువా ?
- వేల కోట్లు తన్నుకుపోయేందుకే మూసీ అంచనా వ్యయం మూడింతలు పెంపు
- తట్టెడు మన్ను తీయకముందే..వేల కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ కుట్ర

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి:**"మూసీ రివర్ ఫ్రంట్"పేరుతో మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పటం వెనుక పెద్ద ఎత్తున బాగోతాలు జరుగుతున్నాయని భారత రాష్ట్ర సమతి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ముందు రూ. 50 వేల కోట్లు అని చెప్పి ఇప్పుడు ప్రాజెక్ట్ అంచనా వ్యయాన్ని మూడింతలు పెంచటమంటే కాంగ్రెస్ ధన దాహం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. తట్టెడు మట్టి కూడా తీయకుండా వేల కోట్లు తన్నుకుపోయే కుట్ర జరుగుతుందని కేటీఆర్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కుంభకోణాల కాంగ్రెస్ ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆడుతున్న డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

**మూసీతో మురిసె రైతులెందరూ?**

మూసీ సుందరీకరణ పేరుతో రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తే ఎంత మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగులోకి వచ్చే ఎకరాలెన్ని? నిల్వ ఉంచే టీఎంసీలెన్ని?పెరిగే పంటల దిగుబడి ఎంత? తీర్చే పారిశ్రామిక అవసరాలెంత? కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్నిఅంటూ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చినకాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీ దాకా గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతుందన్నారు. ఉట్టి సుందరీకరణకే రూ. లక్షా యాభై వేల కోట్లా అంటూ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? అని కేటీఆర్ నిలదీశారు.

పాలమూరు-రంగారెడ్డి కన్నా మూసీయే ఎక్కువ?

ఈ ముఖ్యమంత్రికి కనీసం తను పుట్టిన గడ్డ మీద కూడా మమకారం లేదని కేటీఆర్ అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా...మూసీ ప్రాజెక్టుపైనే ముఖ్యమంత్రి ఎందుకు ఎక్కువ మక్కువ చూపుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. చివరిదశలో ఉన్నపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగమో చెప్పాలన్నారు. కేవలం వేల కోట్ల రూపాయలను దోచుకునేందుకే మూసీ పేరుతో డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు."మూసీ రివర్ ఫ్రంట్" పేరిట బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్నితెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందన్నారు. కుంభకోణాల కాంగ్రెస్ కు ప్రజలు సరైన సమయంలో కర్రుకాల్చి వాత పెడతారని కేటీఆర్ హెచ్చరించారు.

# గుమ్మడిదలలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** విప్లవవీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు గుమ్మడిదల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్ మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దుల బాల్ రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుడు మంద భాస్కర్ రెడ్డి,మాంబపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి,అమ్మగారి సదానంద రెడ్డి,కమటం సుధాకర్ రెడ్డి,దాసరి ఆంజనేయులు, నల్తూరు యాదగిరి,నడిమి%శీ%టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేటిఎం దొంగలు హల్ చల్

## దేహశుద్ధి పోలీసులకు దొంగలను అప్పగించిన స్థానికులు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పేటిఎం దొంగలు హల్ చల్ చేసారు.బొల్లారం పారిశ్రామి కవాడలోని కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేస్తున్న సుదాం చంద్రదాస్ తన వ్యాపార అవసరాల నిమిత్తం లోన్ తీసుకున్నాడు. భార్గవ్ అనే యువకుడు పేటిఎం వెరిఫికేషన్ కోసం ఈనెల 26వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సుదాం చంద్రదాస్ దుకాణానికి వచ్చి వెరిఫికేషన్ పేరుతో ఒక రూపాయి దుకాణదారుడు పేటిఎం నుండి బదిలీ చేశాడు.నాలుగు గంటల ఇరవై ఒక్క నిమిషానికి 16961.15 పదారు వేల తొమ్మిది వందల అరవై ఒక రూపాయి అకౌంట్ నుండి కట్ అవడంతో బాధితుడు పేటిఎం వారికి పిర్యాదు చేశారు.పేటిఎం టీం లీడర్ శ్రీకాంత్, భార్గవ్,మరో వ్యక్తి లక్ష్మణ్ తో కలిసి మార్కెట్ కు వచ్చారు. మార్కెట్ లోని కూరగాయల వ్యాపారులు వారిపై దాడికి యత్నించగా భార్గవ్ అనే వ్యక్తి నేనే అట్టి డబ్బులు ట్రాన్స్ఫర్ చేశానని ఒప్పుకోవడంతో స్థానికులు పోలీసులకు అప్పగించారు.

# భగత్ సింగ్‌కి నివాళులు అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని ఎండీఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా పటాన్ చెరులోని ఎండీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపించడంలో ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చందు,సంతోష్, ప్రెసిడెంట్ మధు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ యజమాన్యలి

**పతాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** ఉచిత దంత పరీక్షల సేవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ యజమాన్యం తెలిపారు. ఆదివారం రోజు ఉదయం అన్నారంలోని స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ ఆవరణలో ఇండో అమెరికన్ దంత వైద్యశాల (ఆసుపత్రి) ఆధ్వర్యంలో ఈ ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

# భగత్ సింగ్ కన్నకలలను నిజం చేయాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 ( నవభూమి ప్రతినిధి)**వా హిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది దేశ స్వాతంత్రం గురించి చిన్నప్రాయంలోనే బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి ఉరికంబాన్ని లెక్కచేయకుండా ఎదిరించిన వీరుడు ,భగత్ సింగ్ క నారా హై ఇంకిలా జిందాబాద్ చెరసాలలు ఉరి కొయ్యలు విప్లవాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు

# పటాన్‌చెరులో అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగ

- పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం
- ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలి
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి**

పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 10 వ తేదీన, దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీన నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సద్దుల బతుకమ్మను అక్టోబర్ 10వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై నిర్వహించుకోవాలని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రకాష్ రావు, ప్రతాప్ గౌడ్, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు పాల్గొన్నారు.



## ప్రజల ఆస్తులను కాపాడాల్సిన

# బాధ్యత అందరిపై ఉంది

- హైడ్రా పని హైడ్రా చేస్తుంది:: హైడ్రా కమీషనర్ రంగనాథ్
- మాల్లా రెడ్డి, పిల్లా రాజేశ్వర్ రెడ్డి,ఒవైసి కాలేజీలపై ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నవభూమి ప్రతినిధి** ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉంటుందని హైడ్రా కమీషనర్ రంగానాద్ అన్నారు.శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ రంగనాథ్ మాట్లాడారు మెయిన్ స్ట్రీమ్ మీడియా కంటే ఎక్కువుగా సోషల్ మీడియానే హైడ్రాను ఎక్కువగా ప్రచారం చేస్తుంది.

అమీన్ పూర్ లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయి.అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తామన్న ధీమాతో కొందరు బడా వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. ఎన్ కన్వెన్షన్ కూల్చినప్పుడు పక్కన ఉన్నటువంటి గుడిసెలను తొలగించలేదు కొందరు అక్రమంగా బిజినెస్ లు చేస్తూహైడ్రా వచ్చినప్పుడు కిరోసిన్, పెట్రోల్ తో ఆందోళన చేస్తున్నారు.కూకట్ పల్లి చెరువు దగ్గర ఉన్నవారికి ముందస్తు సమాచారం ఇచ్చాం.కొందరు సిరియస్ తీసుకోలేదు,అయిన వారిని ఖాళీ చెపించిన తరువాతనే కూల్చివేతలు స్టార్టేశాం హైడ్రా అనేది ఒక బూచిగా చూపించి బుచ్చమ్మను భయభ్రాంతులకు గురి చేశారు హైడ్రా అంటే భరోసాలికొందరు హైడ్రాను బూచిగా చూపిస్తున్నారు అది సరైంది కాదులి



పేద వాళ్ళనీ ఇబ్బందులు గురిచేసేందుకు హైడ్రా ఉండదుఇప్పటి వరకు హైడ్రా కూల్చింది ఖాళీగా ఉన్న భవనాలు మాత్రమేమల్లారెడ్డి , పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఒవైసీ కాలేజీలు బఫర్ జోన్ లో ఉన్నట్లు మాకు పిర్యాదులు వచ్చాయి..

పిల్లల అకడమిక్ సంవత్సరం నష్టం జరుగుతుందని ఆలోచన చేస్తున్నాం.

పేదల పట్ల ఒకలా, పెద్దోళ్ల పట్ల మరోలా హైడ్రా వ్యవరించదుఅక్రమంగా నిర్మించిన పెద్ద వాళ్ళే ప్రథమ టార్గెట్ గా హైడ్రా కూల్చివేతలు చేస్తుందిహైడ్రా సైలెంట్ గా ఏమి లేదు. హైడ్రా పని హైడ్రా చేస్తుందన్నారు.

# సీఎంకు ధన్యవాదాలు తెలిపిన సబ్యసాచిఘోష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి** లిరాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గా పదోన్నతి పొందిన సవ్య సాచి ఘోష్ , ఐఏఎస్ శనివారం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడి ని కలసి ధన్యవాదాలు తెలిపారు.

ఆయన తన ప్రారంభ ఉద్యోగ జీవితం వరంగల్, విజయనగరం, పశ్చిమగోదావరి, కరీంనగర్ జిల్లాలలో కొనసాగించారు. 2002 జాతీయక్రీడల వేడుకలకు ప్రత్యేక అధికారిగా పనిచేశారు. 2003 లో మొదటి ఆఫ్రో ఆసియా క్రీడలకు ప్రత్యేక అధికారిగా , భారీమౌలికసదుపాయాల ప్రాజెక్టులను (గచ్చిబౌలి, స్పోర్ట్స్ కాంప్లెక్స్ o7 స్టేడియంలు) విజయవంతంగా నిర్వహించారు. 2004 %-% 2011 మధ్య కాలం లో పర్యాటక, ఆర్థిక, క్రీడల శాఖలో సేవలందించారు. హైదరాబాదులో ఏసియన్ డెవలప్ మెంట్ ఏజీఎంగా 2005 లో మిలిటరీ వరల్డ్ గేమ్స్ కు ముఖ్యకార్యక్రమాల నిర్వహణబాధ్యతలు నిర్వహించారు. మిలిటరీ వరల్డ్ గేమ్స్ విలేజ్ అభివృద్ధికి ఆయన సముచితంగా సేవలందించారు.

2011 - 2016 మధ్యకాలంలో, పరిశ్రమలు, వాణిజ్యశాఖలో బాధ్యత లునిర్వర్తించారు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ) ఈ సమయంలో పరిశ్రమల ప్రోత్సాహకంతోపాటు, మైనింగ్, , హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్స్, పరిశ్రమల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆహార ప్రాసెసింగ్, చర్మ, ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు వంటి ముఖ్యమైన అంశాలలో విశిష్ట సేవలు అందించారు. 2015-2016 లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించారు.

2017 - 2024 మధ్య, యువజన సేవల శాఖ కు కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి గా సేవలందించారు. తెలంగాణ సొసైటీ ఫర్ ట్రేనింగ్, ఎంప్లాయిమెంట్, ప్రమోషన్ సంస్థలకు ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉద్యోగ ప్రమోషన్ కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించారు.



ఆయన క్రీడా విశారదుడే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో పురుషుల డబుల్స్ దేశం తరుపున టోర్నమెంట్లలో ప్రాతినిధ్యం వహించారు. 2014 - 2018 మధ్య కాలం లో ఆయన మొదటి తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భాద్యతలు నిర్వహించారు.

ఆయనకు ప్రధానంగా ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, క్రీడలు, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి రంగాలలో విశిష్ట నైపుణ్యం ఉంది.

## సనత్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. కోట నీలిమ గొల్ల కొమ్మరయ్య కాలనీ, బన్సీలాల్‌పేట్ డివిజన్‌లలో పర్యటన






**ఖైరతాబాద్‌, సెప్టెంబర్ 28 (నవభూమి ప్రతినిధి):** సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. కోట నీలిమ బంసీలాల్పేట్ డివిజన్‌లోని కొత్త భోయిగూడలో గోల్ల కొమ్మరయ్య కాలనీలోని పనులపై సమీక్ష నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జి హెచ్ ఎం సి చే చేపట్టబడిన పనులను ఆమె పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి పొంగడం సమస్య, దాని ప్రభావం ప్రతిరోజూ ఆ మార్గంలో ప్రయాణించే 1000 నుండి 2000 మంది ప్రజలపై పడుతోంది. డా. నీలిమ నిరంతర కృషి మరియు జి అధికారులతో ఆమె చేయు పరిశీలనల ఫలితంగా త్వరలో పరిష్కార దశకు చేరుకుంటోంది. ఈ పరిష్కార భాగంగా, .జి హెచ్ ఎమ్ సి 48 మీటర్ల దూరం మధ్య 4 కొత్త మ్యాన్‌హోల్స్ నిర్మించింది, ఇది నీటి పొంగడం సమస్యను అరికట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. కాలనీ ప్రజలు, చాలా సంవత్సరాలుగా తమను వేధిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడంలో డా. నీలిమ నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో డా. నీలిమ కృషికి విశేషంగా మన్ననలు లభించాయి. ఇలాంటి కీలక సమస్యలపై వేగంగా స్పందించేందుకు ఆమె చూపుతున్న పట్టుదల ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి , జీఎల్ రమేశ్ , రాజశేఖర్ పందు గౌడ్ , నారాయణ, అభిలాష్ నగరాజు , డాక్టర్ శివ లాల్, కాంతారావు , అయూబ్"మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సర్వజన సర్వమత సమానత్వం భగత్ సింగ్ ఆశయం

### అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కార్యదర్శి గోధ వెంకటేష్



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 28: ( నవభూమి ప్రతినిధి)** షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు పురస్కరించుకొని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట , మఖ్దూమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో వారి విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర నాయకులు యేసురత్నం, ఏ.ఐ.వై.ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్ లు హాజరై మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం స్వతంత్ర సమరయోధుడు,తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన యువ కిషోరం, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని అందించి మన దేశ యువతకు ఉద్యమ మార్గదర్శకుడు అయ్యాడు,భగత్ సింగ్ కలలు కన్న సర్వజన ,సర్వమత,సమాంతరాలను సాధించిన నాడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని,దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువత పై ఉందని అందుకు కుల మత రహిత, సమసమాజ స్థాపనకై అందరూ కదం తొక్కాలని పెట్టుబడిదారీ వ్యవస్థ అంతమై కష్టజీవుల రాజ్యస్థాపనకు భగత్ సింగ్ స్ఫూర్తిగా పోరాటం నడపాలని చదువుతూ పోరాడు, చదువుకై పోరాడులి అంటూ యువతకు,విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు అందరికీ సమానమైన విద్య,వైద్యం అందించాలని కోరారు .భిన్నత్వంలో ఏకత్వం భారతీయ ఔన్నత్యం అన్న మాటను నిలబెట్టుకునే దిశగా నేటి యువత అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉజ్జిని హరినాథ్ రావు,సదానందం,సహదేవ రెడ్డి,రాములు,దొరవీబాబు, సామ్యూల్,ముసలయ్య,ముత్తు,నర్సింహ,రత్నం,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాఫ్ సర్వేపై సరైన నిర్ణయం తీసుకోవాలి

- తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశం
- అధ్యక్షులు మారం జగదీశ్, కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ హాజరు



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 28 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ నాన్ గెజిటెడ్ కేంద్ర సంఘం హైదరాబాదు కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్,తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజేబ్ హుస్సేన్ అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారు సెంట్రల్ ఫోరం కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న డిజిటల్ క్రాఫ్ సర్వే లో ఏఈఓలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇతర సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది వివిధ రాష్ట్రాలలో డిజిటల్ క్రాప్ సర్వే అమలు చేస్తున్న విధానం కాకుండా మన రాష్ట్రంలో ఏ ఈ ఓ లను పూర్తి బాద్యుల్ని చేస్తూ ఒక యాప్ డెవలప్ చేసి దానిని ఏఈఓ లందరినీ తమ వ్యక్తిగత చరవనుల లో డౌన్లోడ్ చేసుకొని సర్వే చేపట్టాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులు జిల్లా అధికారుల ద్వారా ఏ ఈ ఓ ల భయభ్రాంతులకు గురిచేస్తూ యాప్ డౌన్లోడ్ చేసుకోని వారికి విధి నిర్వహణలో ఉన్నప్పటికీ ఉద్యోగానికి హాజరుకానట్టు సెలవు పరిగణిస్తామని ఒత్తిడి చేస్తున్నారు డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రభుత్వం వ్యవసాయ శాఖ పైలెట్ ప్రాజెక్టుగా గత సంవత్సరము వాన కాలము మరియు యాసంగి లో 17 జిల్లాలలో 17 మండలాలను ఎంపిక చేసి చేపట్టడం జరిగింది ఆ పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రతి సర్వే నెంబరు ప్రతి సబ్ డివిజన్ లో వేసిన పంట యొక్క వి వివరాలను ఫోటోతో సహా యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది సర్వే నంబర్ను ఐడిటిఫికేషన్ చేసినప్పటికీ కూడా అందులో ఉన్న సబ్ డివిజన్లను మనము ఐడెంటిఫై చేయలేము దీనివల్ల రైతు వేసిన పంట వివరాలను తప్పుగా నమోదు చేసే అవకాశం ఉంటుంది ఈ విధంగా చేయుట రోజుకు ఒక మనిషి 50 ఫోటోలను చిత్రించగలి గారు ఈ విషయాన్ని గమనించిన అధికారు పంటకాలం అయిపోయే లో ఈ నమోదును పూర్తి చేయాలి కాబట్టి ఇతర మండలాల ఏఈఓ లను డిప్యూట్ చేసి చేయించినప్పటికీ కూడా రెండు నెలల సమయంలో పూర్తి చేయడం జరిగింది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల జానకంపేట క్లస్టర్లో పైలట్ ప్రాజెక్టు కింద చేసినప్పుడు 10470 ఫార్మ్ చిత్రాలు తీయడానికి కి ఐదుగురు ఏ ఈ ఓ లు 90 రోజుల సమయాన్ని వెచ్చించడం జరిగింది అది కూడా ఒకే రకమైన పంట ఉన్నది. అదే ఒక్క ఏ ఈ ఓ మాత్రమే ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో చేయాలంటే 455 రోజులు సమయం పడుతుంది ఇతర రాష్ట్రాలు అయిన కర్ణాటక లో ప్రైవేటు రెసిడెంట్స్ పేరిట స్థానిక యువకులను నియమించుకొని సర్వే చేయిస్తుంది ఇందుకుగాను ప్రతి ఫార్మ్ కి రూపాయలు 10 కేంద్ర బడ్జెట్ నుండి చెల్లిస్తున్నారు మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం ఈ పిక్ పహాని పేరిట విజయవంతంగా అమలు చేస్తున్నారు మన పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ %ఋఋ% విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ల ద్వారా ఒక్కొక్కరి 1000 ఎకరాలు పరిమితితో చేయిస్తున్నారు. రాష్ట్రంలో 2604 రైతు వేదికలు గత ప్రభుత్వం రైతుల సమావేశాలు శిక్షణకు నిర్మించడం జరిగింది వాటి నిర్వహణకు నెలకు తొమ్మిది వేల రూపాయల చొప్పు నిర్వహణ ఖర్చులను ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 5 నెలల మాత్రమే చెల్లించారు ఇంకా ఒక్కొక్క రైతు వేదికకు 216000 విడుదల కాకపోవడంతో ఏ ఈ ఓ లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారుపై విషయాలన్నిటినీ పరిగణలో తీసుకొని వ్యవసాయ శాఖఉన్నతాధికారులు వెంటనే స్పందించి డిజిటల్ క్రాఫ్ సర్వే యాప్ పై ఎక్స్పర్ట్ కమిటీని నియమించి ఇట్టి కమిటీలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నాయకులను మెంబర్స్ గా పరిగనిస్తూ కమిటీ నివేదిక ద్వారా ఇటు రైతులకు ఏ ఈ ఓ లకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునే విధంగా డిసి ఎస్ . ఆమలుపై సమీక్షించి నిర్ణయం తీసుకోగలరని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు తెలంగాణ ఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ తెలిపారు పై సమస్యలన్నింటినీ కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్రంలోని ఏఈవోలెవ్వరు కూడా అధైర్య పడవద్దని యావత్ తెలంగాణ ఉద్యోగుల జేఏసి మీ వెన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు డి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి కే సురేష్ రెడ్డి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

...
**దిల్‌సుఖ్‌నగర్–నవభూమి:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ దిల్సుఖ్నగర్ బ్రాంచ్ ఉత్తమ ఉపాధ్యా పురస్కారం. . కోదండరాం సార్ మరియు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మాధసూదన్ . చేతులమీదుగా.
....
రంగారెడ్డి జిల్లాలోని టిఆర్ఎస్ఎమ్ఏ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సాహభరిత టీచర్స్ డే వేడుకల్లో, పిల్లల విద్యా అభివృద్ధికి అంకిత భావంతో విశేష కృషి చేస్తున్న బోధకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంలో, పిల్లల అభివృద్ధికి వినూత్న విధానాల ద్వారా సేవలందిస్తున్న దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ టీచర్లు కౌసల్య మరియు జ్యోతి బజాజ్ గార్లు 'బెస్ట్ టీచర్ ఆఫ్ ద ఇయర్' గా ఎంపికయ్యారు. అలాగే, ఉప విద్యార్థుల అభివృద్ధి మరియు బాధ్యతలకు విశేష కృషి చేస్తున్న ఉప ప్రధానాచార్యులు మాధవి సాంగీ గారిని కూడా సత్కరించడం జరిగింది. లోటస్ మేనేజ్మెంట్ తరఫున వారి అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఛైర్మన్, టిఆర్ఎస్ఎమ్ఏ రాష్ట్ర సలహాదారు, తెలంగాణ గ్రీన్ అంబాసడర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి మా ఎమ్మెల్సీ కొడందరాం సార్, టిఆర్ఎస్ఎమ్ఏ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్






సాదుల టిఆర్ఎస్ఎమ్ఏ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సంబరాలు విజయవంతంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ



ధన్యవాదాలు తెలిపారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి: సిపిఐ




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ (నవభూమి ప్రతినిధి):**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్లోనీ భగత్ సింగ్ విగ్రహనికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటీయూసీ అధ్యక్షులు ఆశీ. యాదయ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. అని అన్నారు. ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలి విప్లకారుల్లో అతను ఒకడు అన్ని గుర్తుచేశారు. ఈ కారణంగానే షాహిద్ భగత్ సింగ్ గా కొనియాడారు. అన్నారు. భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేశారు. లాహెూర్ లో బ్రిటిష్ పోలీస్ ఆఫీసర్ను హతమార్చినందుకు భగత్ సింగ్, రాజ్ గుర్ సుఖదేవ్ లను 24 మార్చి 1931 ఉరిశిక్ష విధించారని అన్నారు. అయన కుటుంబ సభ్యులు క్షమాబిక్ష అడుగుదాము అన్ని అంటే నేను బ్రిటిష్ వలస వాదులను క్షమాబిక్ష అడగను అన్ని ఊరితాడును ముద్దాడాడు అన్ని అన్నారు . కనుక ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి అని అన్నారు.

## నిర్మాణం ఉన్న భవనం నుంచి బాలుడు కిందపడి, తీవ్ర గాయాలు : హాస్పిటల్ కు తరలింపు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28(నవ భూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిప ల్ పరిధిలోని బహుదూర్‌పల్లి గ్రీన్‌హి ల్స్ హౌసింగ్ కాలనీలో కృషి స్కూల్ సమీపంలో ఉన్న.. నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి 8 ఏళ్లబాబు కిందపడి అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తరలించారు. వాచ్ మెన్ కొడుకుగా స్థానికులు చెబుతున్నారు.. బిల్డింగ్ బిల్డర్ పేరు సత్యనారాయణ రెడ్డిగా స్థానికులు తెలిపారు. బాలుని పరిస్థితి ఎలా ఉందో తేలియాల్సింది.

## పేలిన ఎలక్ట్రికల్ బైక్ చార్జింగ్ బ్యాటరీ : ఫార్మాసీలో భారీ అగ్నిప్రమాదం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:(నవభూమి ప్రతినిధి)** సూరారంఎక్స్ రోడ్ లోని ఆదిత్య ఫార్మసీలో భారీ అగ్నిప్రమాదం. ఎలక్ట్రిక్ బైక్ చార్జింగ్ పెట్టడంతో షార్ట్ సర్క్యూట్ వలన పేలిన ఎలక్ట్రిక్ బైక్.. దాంతో మంటలం టుకొని పూర్తిగా దగ్ధమైన ఆదిత్య ఫార్మసీభారీగాఆస్తినష్టం జరిగింది.

## భగత్ సింగ్ ఆశయ సాధనకై కృషిచేయాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:(నవభూమి ప్రతినిధి)** భారతమాత ముద్దుబిడ్డ సర్దార్ షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నేడు భగత్ సింగ్ నగర్ లో నిర్వహించారు.కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య కళామండలి రాష్ట్ర అధ్యక్షులు నిశాని చందర్, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి సత్యం, సీనియర్ నాయకులు డేగల కృష్ణమూర్తి, వై నరసింహా రెడ్డి, వై జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, హరిహరరావు, భవానిశంకర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## రు. 30 లక్షలతో చేపట్టనున్న పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28: ,(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 30 లక్షల పనులను స్థానికులతో కలిసి పరిశీలిస్తున్న సురేష్ రెడ్డి మాజీ కార్పొరేటర్.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ప్రజలకు ఎపుడైనా అందుబాటులో ఉడి వారికీ కనీస సదుపాయాలతో పాటు,, అభివృద్ధి పనుల కు కృషి చేస్తానన్నారు.

కార్పొరేటర్ ఏమ్మెల్యే, ఏమైల్సీ సహకారం తో భవాని నగర్ గ్రౌండ్ లో సుమారు 20లక్షలతో ఓపెన్ జిమ్ కిడ్స్ ప్లే ఇక్విప్మెంట్స్ సూరారం కాలనీ గ్రౌండ్ లో సుమారు 15 లక్షలతో కిడ్స్ ప్లే ఏరియా ఐటమ్స్ ఏర్పాటు కొరకు నిదులు సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మంజూర్ చేయించారు అని అన్నారు . పనులు ప్రారంభం కాగా , ఈసం దర్భంగా పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి వెంట సీనియర్ నాయకులు యాదగిరి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, విజ య్,శివాగౌడ్,వెంకట్ రెడ్డి, రాజు గౌడ్ కాలనీ వాసులు మహిళలు ఉన్నారు.





.శామీర్‌పేటలో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవ కార్యక్రమం.హాజరైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే,

## డాక్టర్ విజయభారతి మృతి తీరని లోటు: వివేక్



**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి.**డా బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను రచించిన గొప్ప రచయిత్రి... మహాకవి బోయి భీమన్న పుత్రిక, ప్రముఖ అంబేద్కర్ వాది బొజ్జా తారకం సతీమణి, తెలుగు అకాడమీని పునఃప్రతిష్ఠ చేసిన విధుషీమని, మహాత్మా ఫులే జీవిత చరిత్రను తెలుగు వారికి అందించిన సంస్కర్త...డాక్టర్ విజయభారతిలి.పురణాల గుట్టువిప్పి షడ్ చక్రవర్తులు ఆర్యరాజ్య విస్తరణకు పాల్పడ్డారని తెలుగు ప్రజలకు వివరించిన పరిశోధకురాలు... కారంచేడు ఉద్యమం యూజిలో నాకు రక్షణ కల్పించిన వీర వనిత... బలహీన వర్గాల వారికీ ఆత్మీయురాలు... ఆంధ్రదేశం, తెలంగాణ, తెలుగు ప్రజలు గొప్ప వ్యక్తిని కోల్పోయింది... ఆమె నిష్క్రమణ దేశానికి పెద్ద లోటు. బలహీనవర్గాల తరుపున ఘన నివాళి అర్పిస్తున్నాం . మనీ తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు తలమల్ల హసేన్ చెప్పారు. అన్ని పార్టీలు మాలను లను లైట్ గా తీసుకున్నాయని చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ చెప్పారు

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నూతన విద్యాధికారులు





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28( నవభూమి ప్రతి నిధి)** పేట్ బషిరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కుత్బుల్లాపూర్, దుందిగల్, బాచుపల్లి మండలాలకు చెందిన మండల విద్యాధికారులు జెమిని, కృష్ణ, రామకృష్ణ లు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పడిన దుండిగల్, బాచుపల్లి మండలాలకు ఎంఈఓ కార్యాలయాల భవనాలు నిర్మించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ నిర్వహణ, వాచ్మెన్ ఏర్పాటు, వాచ్మెన్ రూమ్ ల నిర్మాణం, మంచినీటి సదుపాయాల వంటి పలు సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండలాలలో మండల విద్యాధికారి కార్యాలయం తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో వాచ్ మెన్ రూము, మంచినీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణకు కావలసిన అన్ని చర్యలను చేపడతామన్నారు.

## బుచ్చమ్మది ఆత్మహత్య కాదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య: హరీశ్ ఆరోపణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి.** కూకట్పల్లి నియోజకవర్గం నల్లచెరువు బఫర్ జోన్ లో ఉన్నటువంటి బుచ్చమ్మ హైడ్రా అధికారుల వేధింపులు భరించలేక, ఇల్లు ఎప్పుడు కూలగోడతారో తెలువక ఆందోళనతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. హైడ్రా పేరిట ఇప్పటికే మూడు ఆత్మహత్యలు జరిగాయి. రేవంత్ రెడ్డి ని నేను అడుగుతున్నాను ఇంకా ఎంతమందిని చంపదలుచుకున్నారు. బుచ్చమ్మ ది ఆత్మహత్య కాదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. ఇది కేవలం రేవంత్ రెడ్డి చర్యల వల్ల జరిగిన హత్య. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నాయి. గాంధీ హాస్పిటల్ లో చిన్న చిన్న మందులు లేక పారాసిట్ మల్ లాంటి గోలీలు కూడా ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది.

గవర్నమెంట్ హాస్టళ్లలో, స్కూళ్లలో పురుగుల అన్నం పెట్టి వేధిస్తున్నారు.

హైదరాబాద్ ని నిలబెట్టే పని చెయ్యి. కూల్చివేతలు కాదు నిలబెట్టడం నేర్చుకో.

హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటిస్తాం. గత కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వ ఆదాయంలో నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చారు. 30 ఏళ్ల నుండి నివాసాలు ఏర్పరచుకున్న వారిని కూల్చే అధికారం రేవంత్ రెడ్డికి ఎవరు ఇచ్చారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పేదలను నిర్వాసితులను చేస్తే ఇంటికి నష్టపరిహారం ఇవ్వాలి కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలి. జీవన భృతి కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూసేకరణ చట్టంలో స్పష్టంగా ఉంది. ఉపాధి పోయి ఇల్లుపోయి రోడ్డు మీదకు వస్తున్నారు ప్రజలు. నష్ట పరిహారం ఇచ్చే విషయంలో కూడా ప్రభుత్వం దగ్గర ఎలాంటి సమాచారం లేదు.

నష్టపరిహారం, ఉపాధి కల్పించడం చేసిన తర్వాత వారిని ఒప్పించిన తర్వాతనే నిర్మాణాలను కూలగొట్టాలి. ముఖ్యమంత్రిగా ప్రజలకు సహాయం చేస్తావా? లేక పేదలకు కన్నీళ్లు పెట్టిస్తావా?ఇప్పటికైనా పిచ్చి పనులు మార్చుకో రేవంత్ రెడ్డి. వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీల నిర్ణయాలతో ముందుకు వెళ్లాలి.

బాధితులు ఆందోళన చెందవద్దు మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంది. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను.

జీవించి పోరాడాలి పోరాడి సాధించాలి. ఉన్నదాంట్లో అందరికి మంచి చేయాలి. పేదల కన్నీళ్లు మనకు వద్దు.

ఎవరికోసం ఈ మూసీ సుందరీ కరణ? ఎవరికి మేలు చేసేందుకు ఈ కూల్చివేతలు. హైడ్రా మీద పోలీస్ కేసు నమోదు చేయాలి. రంగనాథ్ పేదవాళ్ల ఇళ్లను రాత్రికి రాత్రి కూల్చివేస్తున్నారు. రేవంత్ రెడ్డి సోదరునికి నెల రోజుల ముందు పర్మిషన్ తెచ్చుకునే అవకాశం కల్పించారు. పేదవారి ఇండ్లను ఎందుకు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తున్నారు. పేదవారికి ఒక న్యాయం రేవంత్ రెడ్డి సోదరులకు ఒక న్యాయమా. పేదలు కోర్టుకి వెళ్లలేరు అనే ధైర్యంతోనే కదా వారి ఇళ్లను కూల్చి వేస్తున్నారు. రేవంత్ రెడ్డి సోదరులు లాగానే అందరికి నోటీసులు ఇవ్వాలి. రేవంత్ రెడ్డి ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు.

## సిసి రోడ్లు వేయాలని ఇంచార్జి కొలన్ హన్మంతన్నను కోరినమిథిలా నగర్ రోడ్ నెం -10 కాలనీ వాసులు

**కుత్బుల్లాపూర్–నవభూమి:** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామరం లోని మిథిలా నగర్ రోడ్ నెం -10 కాలనీ వాసులు సి . సి రోడ్స్ కొరకు నిధుల కోసం మద్ది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీష్ కుమార్, అరుణ్ కుమార్, రాము, సందీప్, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందిగా మారితే కఠిన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28(నవభూమి ప్రతినిధి)**ని:జాంపేట్ మున్సిపల్ కార్యాలయం సమావేశంలో "అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ...చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దు...చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలుతప్పవు. ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి.

కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మా లైట్లనుఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి

వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి. ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, కమిషనర్ డి. సౌజన్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లిలో ఫ్లై ఓవర్, రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి: ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 28(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి చౌరస్తా వద్ద సుమారు 146 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాచుపల్లి – మియాపూర్ ఫ్లై ఓవర్, బాచుపల్లి – మల్లంపేట్ – భౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులతో పాటు సుమారు 135 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మియాపూర్ – బాచుపల్లి – గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ బాచుపల్లి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు, బాచుపల్లి – మల్లంపేట్ – భౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులు, మియాపూర్ – బాచుపల్లి – గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తయితే మియాపూర్ – గండిమైసమ్మ రహదారిలో వెళ్లే వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీరడంతో పాటు పరిసర ప్రాంతలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు అవాంతరంగా ఉన్న కరెంట్ పోల్స్ ను యుద్ధప్రాతిపదికన షిఫ్టింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, హెచ్ఎండిఏ ఎస్.ఈ హుస్సేన్, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ డి. సౌజన్య, ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్ డిఈఈ శ్రీదేవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, వాటర్ వర్క్స్ జిఎం సుబ్బా రాయుడు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో– ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## పథకాలకు పాతర సీఎం ఫోటోలతో జాతరా ?

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి.**

ఇదేనా ముఖ్యమంత్రి దసరా కానుక

ప్రభుత్వ ఉద్యోగుల డీఎలకు ఇంత వరకు దిక్కు లేదు

పీఆర్సీ గురించిన ఊసు లేదు

ఎకరాకు రూ. 7500 రైతు భరోసా మాటెత్తడం లేదు

అరకొర రుణమాఫీతో చేతులు దులుపుకున్నారు .. అన్నదాతలను బ్యాంకులు కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు

రూ. 4000కు ఆసరా పెన్షన్ పెంపు ఎప్పటి నుండో చెప్పడం లేదు

మహిళలకు గృహజ్యోతి కింది రూ. 2500 హామీ అటకెక్కించారు

కళ్యాణ లక్ష్మికి తులం బంగారం లేదు

ఆడబిడ్డలకు అమ్మవడి కింది రూ. 12 వేలు, రూ. 13 వేలు, కేసీఆర్ కిట్ మాయం చేశారు

గర్బవతులకు న్యూట్రిషన్ కిట్ కట్ చేశారు

బతుకమ్మ చీరలు నిలిపేసి నేతన్నల బతుకుల్లో మన్నుపోశారు

హైడ్రా పేరుతో పేదల కంటికి కునుకు లేకుండా .. కూల్చివేతలతో వారి బతుకుల్లో నిప్పులు పోశారురాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు

పేదల బతులకును చిద్రం చేశారురైతన్నలను ఆగం చేసి .. వ్యవసాయ రంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు కానీ ప్రతీ కార్యాలయం లో సీఎం రేవంత్ ఫోటో అక్టోబర్ 7 లోపు పెట్టాలని ఆదేశాలు ఇచ్చారుకానీ ప్రభుత్వం వచ్చి 10 నెలలైనా, 6 గ్యారంటీల అమలుకు మాత్రం ఆదేశాలు లేవు

ఆరు గ్యారంటీల అమలును పట్టించుకోని ప్రభుత్వం ఆగమేఘాల మీద సీఎం ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలన్న ఆదేశాలపై ఒక ప్రకటనలో వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## భగత్ సింగ్ ఆశయ సాధనకై కృషి చేయాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:(నవభూమి ప్రతినిధి)** గాజులరామా రం పరిధిలో భారత స్వతంత్ర సాధన కోసం ప్రాణాలను తృణపాయంగా అర్పించిన వీరుడు స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జన్మదిన సందర్భంగా ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నేత జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకి వినతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 28** శనివారం హైదరాబాదులోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి పోచంపల్లి, జలాల్పురం గ్రామాలకు చెందిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలం కేటాయించాలని ఆయనను కలిశారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలాన్ని వెంటనే కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ గతంలో పోచంపల్లి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రైవేట్ స్థలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించేవారు కానీ భద్రాచలం రోడ్డు భాగంలో స్థలం పోవడంతో పాటు స్థలం దారులు ఫెన్సింగ్ నాటడంతో స్థలం లేక ఎక్కడ నిర్వహించారు అర్థం కావడం లేదని వెంటనే జలాల్పురం గ్రామంలోని 80 సర్వే నంబర్లు ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని వారు ఆయనని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పా క మల్లేష్ యాదవ్, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోరంటి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బాలిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, పోతగల దానయ్య, ఇబ్రహీంపట్నం అంజయ్య, కుక్క మారయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రామస్వామి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

### సంకినేని వెంకటేశ్వరరావు


**పెన్ పహాడ్, సెప్టెంబర్28( నవభూమి )** మండల కేంద్రానికి చెందిన చామకూరి రామస్వామి శనివారం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు. ఆయన వెంట పెన్ పహాడ్ మండల బిజెపి నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జ తూముల సాయి ప్రసాద్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రామస్వామి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి

### తూముల భుజంగ రావు



**పెన్ పహాడ్, సెప్టెంబర్28( నవభూమి)** మండల కేంద్రానికి చెందిన చామకూరి రామస్వామి శనివారం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు. ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత లక్ష్మికి ఆత్మీయ సన్మాన సభ



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 2 (నవభూమి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆశా కార్యకర్త ల ఆధ్వర్యంలో ఆశ నోడల్ అధికారి అనంతలక్ష్మి బదిలీపై వెళ్లిన సందర్భంలో మండలంలోని ఆశా కార్యకర్తలు అందరూ ఏకమై ఘనంగా ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ అనంతలక్ష్మి సేవలు మరువలేని అని వారు ఎక్కడ పని చేసిన మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటారని వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్, సూపర్వైజర్, స్టాప్ నర్సులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాల్చిన మంత్రి సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నవ భూమి ప్రతినిధి**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ జరిపిన వరుస సమీక్షలు, సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయి. మంత్రి సురేఖ చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతినివ్వడంతో, వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులను బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చి లోపే పూర్తి చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ చైర్ పర్సన్ గా, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ డైరక్టర్ కన్వీనర్ గా, ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటిడిఎ వైస్ ఛైర్మన్ జి. కిషన్ రావు, యాదగిరి గుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధికారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటి బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక కమిటి ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం మరో జీవోను జారీ చేసింది.

## మధుయాష్కీగౌడ్‌కు కార్యకర్తల ఘన స్వాగతం





**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** విదేశీ పర్యటనను ముగించుకుని నగరానికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ కి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు పెద్ద సంఖ్యలో ఎయిర్ పోర్టుకు వచ్చిన వారు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవలి అమెరికా పర్యటనలో భాగంగా అక్కడ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు చేసేందుకు మధుయాష్కి గౌడ్ కూడా అమెరికా వెళ్ళిన విషయం తెలిసిందే రాహుల్ గాంధీ తో పాటు పలు సభలు, సమావేశాలలో పాల్గొన్నారు ఆ తర్వాత లండన్ వెళ్లిన మధుయాష్కీగౌడ్ 'సౌత్ ఏషియన్ స్టడీస్ ఆఫ్ లండన్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్యానల్ మీటింగ్ లో కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ కుర్షిద్, సీడబ్ల్యూసీ మెంబర్ గురుదీప్ సింగ్ సప్పల్ తో కలిసి పాల్గొన్నారు లండన్ నుంచి నేరుగా హైదరాబాద్ కు వచ్చారు ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ నుంచి భారీ కాన్వాయ్ తో బంజారాహిల్స్ లోని ఇంటికి చేరుకున్నారు

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి: ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 27:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ తో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చర్చించారు. శుక్రవారం కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, పెండింగులో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని



చెప్పారు.

మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్-అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని, పాపిరెడ్డి కాలనీ నుండి జోనల్ కార్యాలయం వెళ్లే 150 అడుగుల రోడ్డుకు లింక్ రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గంగారం హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడాలని చెప్పారు. ప్రజావసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, జంక్షన్ల సుందరీకరణ చేపట్టాలని, చెరువులలోని గుర్రపు డెక్కను వెంటనే తొలగించి సుందరీకరించాలని, పార్కులు, స్మశానవాటికలను అభివృద్ధి చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను వెంటనే తొలగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఎమ్మెల్యే వెంట చందానగర్ డివిజన్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి ఉన్నారు.